జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 08 అక్టోబర్ 2025 పేజీలు : 14



2 లో..

## పది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...!

# కోర్టు తీర్పుపై అందరిలో ఉత్కంఠ






2 లో..

ఎన్నికలు జరిగేనా.... ఆగేనా

రిజర్వేషన్లు మారాలని కొందరు....

అలాగే ఉంటే బాగుంటుంది అని కొందరు

మునగాల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) : తెలంగాణలో గ్రామీణ స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదలైనప్పటికీ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు వెలువరిస్తుందోననే ఉత్కంఠ కొనసాగుతుంది. అయితే తాజాగా బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది.



# కాంగ్రెస్ మద్దిరాల జెడ్పీ ఎవరికి... దక్కేనా.....?

తీవ్ర ఉత్కంఠ రేపుతున్న మద్దిరాల

స్థానికం, పార్టీ విధేయత కంటే ధనం చుట్టే రాజకీయం....

2 లో..

తుంగతుర్తి, (ప్రజా జ్యోతి):



# సాగర్ జలాశయానికి ఉధృతంగా కొనసాగుతున్న కృష్ణమ్మ పరుగులు

2లో

ప్రాజెక్టు 22 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

జలాశయం నీటిమట్టం 589.70 అడుగులు

రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 2,29,422 క్యూసెక్కుల

# ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ఆక్టోబర్ 7(ప్రజా జ్యోతి)

రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఓ శ్రీనివాస్, యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐ సంతోష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

2 లో..



# కాంగ్రెస్ మద్దిరాల జెడ్పీ ఎవరికి... దక్కేనూ.....?

## తీవ్ర ఉత్కంఠ రేపుతున్న మద్దిరాల

## స్థానికం, పార్టీ విధేయత కంటే ధనం చుట్టే రాజకీయం....

**తుంగతుర్తి, అక్టోబర్ 07,(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం జిల్లా పరిషత్ ఎన్నికలలో జనరల్ ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించడంతో ఆశావాహులు భారీగా కాంగ్రెస్ తరపున టికెట్ అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్నారు. ఈ మేరకు ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో 14 మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఇందులో ముగ్గురిని కాంగ్రెస్ అధిష్టానానికి జెడ్పిటిసి టికెట్ కోసం పంపవలసిందిగా జిల్లా అధ్యక్షుని మరియు స్థానిక ఎమ్మెల్యేను కోరినట్టు తెలిసింది. అందులో ప్రధానంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన కొండగడుపుల శ్రీకాంత్, రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బరపటి ఉపేందర్, కుక్కడం గ్రామానికి చెందిన బరపటి ప్రవీణ్, మాల సామాజిక వర్గానికి చెందిన బొబ్బని రఘుపతి, బొబ్బిలి వెంకన్న మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. వీరిలో బరపటి ప్రవీణ్ పేరు కొత్తగా వినిపిస్తున్నప్పటికీ పార్టీ విధేయుడుగా ఉన్నట్లు తెలుస్తుంది. కాగా కొండగడుపుల శ్రీకాంత్ గత 15 సంవత్సరాలుగా ఎంపీడీవో ఆఫీస్ లో ఉమ్మడి నూతనకల్ మండలంలో మరియు విభజిత మద్దిరాల మండలంలో బయోమెట్రిక్ కోఆర్డినేటర్ గా కొనసాగుతున్నారు. జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నకు నమ్మకస్తుడుగా ఉంటున్నాడు.బరపటి ఉపేందర్ రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ గా, ఎంపిటిసిగా గతంలో పనిచేసి ఉన్నాడు. బొబ్బని రఘుపతి కూడా పోటీలో ఉంటూ చెవిటి వెంకన్నకు నమ్మకస్తుడిగా ఉంటున్నాడు. బొబ్బిలి వెంకన్న జి కొత్తపల్లి సర్పంచ్ గా ఎంపీటీసీగా పని చేసిన అనుభవం ఉంది. ప్రధానంగా శ్రీకాంత్ ప్రవీణ్, ఉపేందర్, జడ్పిటిసి రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న వ్యక్తికి వచ్చేనా..? లేక పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు వచ్చేనా...? వేచి చూద్దాం....

# కోర్టు తీర్పుపై అందరిలో ఉత్కంఠ

## ఎన్నికలు జరిగేనా.... ఆగేనా

## రిజర్వేషన్లు మారాలని కొందరు.... అలాగే ఉంటే బాగుంటుంది అని కొందరు

**మునగాల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణలో గ్రామీణ స్థానిక సంస్థల షెడ్యూల్ విడుదలైనప్పటికీ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై హైకోర్టు ఎలాంటి ఉత్తర్వులు వెలువరిస్తుందోననే ఉత్కంఠ కొనసాగుతుంది. అయితే తాజాగా బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా




ఉన్నాయి... స్థానిక సంస్థల ఎన్ని కల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9ను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ప్రకారమే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తుంది. అయితే ఇప్పటికే ఈ జీవోను సవాలు చేస్తూ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు అయ్యాయి. బి మాధవ్ రెడ్డి, గోరేటి వెంకటేష్లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఇందుకు సంబంధించి విచారణ చేపట్టిన హైకోర్టు... తెలంగాణ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించింది. ఇందుకు సంబంధించిన తదుపరి విచారణను (అక్టోబర్ 8) నేడు చేపట్టను ంది. ఈ క్రమంలోనే తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని సవాల్ చేస్తూ వికారాబాద్ జిల్లా ధరూర్కు చెందిన మడివాల మచ్చదేవ, రజకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస లక్ష్మయ్య, హైదరాబాద్కు చెందిన న్యాయవాది సి శాంతప్ప హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 9(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలకు కేటగిరీ వారీగా రిజర్వేషన్లను కేటాయించడంలో విఫలమైందని ఆరోపించారు. అందువల్ల ఈ జీవోను నిలిపివేయాలని, ఎన్నికలు నిర్వహించే ముందు బీసీ రిజర్వేషన్లను తిరిగి వర్గీకరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మరోవైపు బీసీ రిజర్వేషన్లను సమర్థిస్తూ మరికొందరు హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు.

### హైకోర్టులోనే తేల్చుకోవాలి

తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నంబర్ 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసి ంది. తెలంగాణ హైకోర్టులో కేసు విచారణలో ఉండగా సుప్రీంకోర్టుకి ఎందుకు వచ్చారు..? అని ప్రశ్నించింది. తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా..? అని ప్రశ్నించిది. రాష్ట్ర హైకోర్టులో పెండింగ్లో ఉన్నఈ పిటిషన్ని విచారించలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ అంశాన్ని హైకోర్టులోనే తేల్చుకోవా లని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

# పది విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...!

## – జిల్లా విద్యాధికారి బిక్షపతి

**అవంతిపురం కేజీబీవీ ఆకస్మిక తనిఖీ**



మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ): పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ర్యాంకుల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి కోరారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు అందించాల్సిన ఆహార పదార్థాల, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందజేయాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. భోజనం నాణ్యత విషయంలో ఇలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ సంవత్సరం మంచి ఫలితాలు సాధించేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి,నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి పార్వతి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ జలాశయానికి ఉధృతంగా కొనసాగుతున్న కృష్ణమ్మ పరుగులు

**ప్రాజెక్టు 22 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల**

**జలాశయం నీటిమట్టం 589.70 అడుగులు**

**రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 2,29,422 క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ అక్టోబర్ 7(ప్రజాజ్యోతి)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది,మంగళవారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 2,29,422,క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వస్తుండడంతో సాగర్ ప్రాజెక్టు అధికారులు 22 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 1,77,518,క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు,22 గేట్లు ఐదు అడుగుల ఎత్తు విడుదల చేశారు,జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం589.70 అడుగులకు చేరుకుంది ,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 311.1486,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 10,040,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 8,022,క్యూసెక్కులు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,642, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 12,00,క్యూసెక్కులు,వరద కాలువ నీటిని నిలిపి వేశారు,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 2,29,422,లక్షల క్యూసెక్కుల నీరు దిగువనున్న చత్రశాల టెల్ ప్యాంట్ కు విడుదల అవుతుంది.ఈ ఏడాదిలో ప్రాజెక్టు కు అధికంగా నీటి విడుదల కొనసాగుతుంది.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత ,బాధ్యత పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వారోత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సమాచార హక్కు చట్టం కింద ప్రజలు కోరిన సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత పౌర సమాచార అధికారులు ,పబ్లిక్ అథారిటీలపై ఉందని అన్నారు.ఆయా పబ్లిక్ అథారిటీలు వారి దగ్గర ఉన్న సమాచారాన్ని పౌరులు కోరితే ఇవ్వాలని, ఏ పద్దతిలో సమాచారం కోరితే ఆ పద్దతిలో ఇవ్వాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.ఎట్టి పరిస్థితులలో తప్పు సమాచారం ఇవ్వద్దని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా అధికారం యంత్రాంగాలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిఆర్డిఓ పిడి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్, జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహర్షి వాల్మీకి చరిత్ర చిరస్మరణీయం



**హాలియా,అక్టోబర్7(ప్రజా జ్యోతి) :**

మహర్షి వాల్మీకి చరిత్ర చిరస్మరణీయమని హాలియా మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి అన్నారు.హాలియా మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం వాల్మీకి చరిత్ర ఉంటుందని అన్నారు.వాల్మీకి ఇతిహాసాల్లో మొదటిది రామాయణం రచించారని వాల్మీకి చరిత్ర చిరస్మరణీయమని అన్నారు.తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది పశ్చాతాపంతో సద్గుణ మార్గం వైపు మళ్లారు.ఆత్మశోధన ద్వారా మహానుభావుడుగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణాన్ని అనే గ్రంధాన్ని రచించారన్నారు.మన మనస్సు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు.ఆయన చూపిన సత్యం ధర్మం నీతి మార్గాలలో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

## - కే వి కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు

**చింతలపాలెం, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామ రైతుల పంటలను కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్, ఎ కిరణ్ మంగళవారం పరిశీలించారు. డ్రం సీడర్ పద్ధతిలో వరి, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి మరియు మిరప పంటలను పరిశీలించి, రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. డ్రం సీడర్ పద్ధతిలో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్ 0.4 గ్రా/లీటర్ నీటికి, ఆకు చుట్టు పురుగు, కాండంతొలుచు పురుగుల నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా/లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రస్తుతం పత్తి పంట 90%-%100 రోజుల దశలో ఉందని, గత వారంలో వర్షాల వల్ల నేలలో తగిన తేమ ఉండటం వలన ఎరువులు వేసుకోవడానికి ఇది అనుకూల సమయమని తెలిపారు. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉండడం వలన పచ్చ దోమ, తెల్ల దోమలు కనిపించిన వెంటనే అసిటమిప్రైడ్ 0.2 గ్రా/లీటర్ నీటికి లేదా వేప నూనె 5 మి.లీ./లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదనంగా పసుపు రంగు జిగురు అట్టలు వాడుకోవాలని సలహా ఇచ్చారు. గత వారంలో కురిసిన వర్షాల ప్రభావంతో పత్తి పంటల్లో వేరు కుళ్లు, మొదళ్ళ కుళ్లు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వాటి నివారణకు హెక్సా కానజోల్ 1 మి.లీ./లీటర్ నీటికి, ప్రోపికోనజోల్ 1 మి.లీ./లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. మిరప పంటలో తామర పురుగులు, వాటి నివారణకు ఫిప్రోనీల్ 2 మి.లీ./లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్తలు డి. నరేష్, ఎ. కిరణ్, రైతులు రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి భవాని, వ్యవసాయ విద్యార్థులు పద్మావతి, సుస్మిత, శరణ్య తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామి కావాలి

## -150 సీసీ కెమెరాలతో సేఫ్ హుజూర్ నగర్ ప్రాజెక్ట్

## -సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు వ్యాపారులు భాగస్వామ్యం కావాలి

## -సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాల నిరోధం కోసం పటిష్ట ప్రణాళిక

## -జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్



**హుజూర్ నగర్ అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)**

నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వామి కావాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలలో భాగంగా మంగళ వారం జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ హుజూర్



నగర్ పోలీస్ స్టేషన్ ను,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ముందుగా పోలీసు సిబ్బంది ఎస్పీ గౌరవ వందనంతో స్వాగతం తెలిపి పోలీస్ పరేడ్ నిర్వహించారు, పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్పి నర్సింహ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సిబ్బంది యొక్క కవాతును మరియు చక్కని యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లలోగల సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించినారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హుజూర్ నగర్ ను సేఫ్ టౌన్ ప్రాజెక్టుగా తీసుకొని సర్కిల్ పరిధిలో 150 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తామని అన్నారు.హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో గల హుజూర్ నగర్ టౌన్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు, మఠంపల్లి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి నుండి 50 కి పైగా సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని అన్నారు. దీని ద్వారా సర్కిల్ పరిధిలో మరియు హుజూర్ నగర్ పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, నేరాలు నిరోధించడం సులువు అవుతుందని, ప్రతి సీసీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానమని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను త్వరితగతిన చేదించవచ్చు అని అన్నారు, ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని తెలిపారు. నేను



సైతం కార్యక్రమము మరియు కమ్యూనిటీ కార్యక్రమంలో ద్వారా పెద్ద ఎత్తున సీసీ కెమెరాలు ఏర్పాటుకి ప్రణాళిక తయారు చేసినట్లు వివరించారు. అత్యాధునికమైన ఈ సీసీ కెమెరాలు జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల కమాండ్ కంట్రోల్ సెంటర్ కు మరియు రాష్ట్ర కమాండన్ కంట్రోల్స్ సెంటర్ అనుసంధానం చేయబడి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయం యొక్క రికార్డ్స్ ని తనిఖీ చేసి కేసుల నమోదు దర్యాప్తు వేగంగా చేయాలని ఎక్కడ కూడా ఆలస్యం చేయవద్దని బాధితులకు వేగంగా పోలీసు సేవలు అందిస్తే ప్రజల్లో మరింత గౌరవం పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదుని అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. కోర్టు విధులను పటిష్టంగా నిర్వహిస్తూ కేసుల్లో ఎక్కువ శిక్షలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. సైబర్ మోసాలు జరగకుండా ప్రజలను చైతన్య పరచాలని, రోడ్డు ప్రమాదాల వల్ల ఎవరు మరణించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మహిళల రక్షణ విద్యార్థి నెల రక్షణలో నిరంతరం కృషి చేయాలి అని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, హుజూర్ నగర్ ఎస్సై మోహన్ బాబు, మఠంపల్లి ఎస్సై బాబు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, గరిడేపల్లి ఎస్సై నరేష్, పాలకవీడు ఎస్సై కోటేష్, ఆర్ఎస్ఐ అశోక్,డిసీఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్, సి సి సందీప్, ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# నరసయ్య ఆశయాలు సాధించాలి- పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి

**హుజూర్ నగర్ అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)**

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, హుజూర్ నగర్ మాజీ ఎంపిటిసి పాశం నరసయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం నరసయ్య మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నర్సయ్య ఎంతో కృషి చేశారని,భీమిరెడ్డి నరసింహారెడ్డి, అరిబండి లక్ష్మీనారాయణ, మేదరమట్ల సీతారామయ్య, కే.నారాయణ వంటి అనేకమంది నాయకత్వంలో పని చేశాడని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు,మండల కార్యదర్శి పోసిన బోయిన హుస్సేన్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశంవెంకటనారాయణ, పార్టీ మండల కమిటీ సభ్యులు,ఐ లు నాయకులు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,పట్టణ కమిటీ సభ్యులు,రేపాకల వీరస్వామి పాశం వీరబాబు,పంగ వెంకటి తదితరులు పాల్గొన్నారు.



# కండక్టర్ ఇంట్లో చోరి..!

## ఐదున్నర తులాల బంగారం, 85వేల నగదు అపహరణ





**మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ):**
మిర్యాలగూడ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆర్టీసీ కండక్టర్ చామల పార్వతమ్మ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి యధావిధిగా డ్యూటీకి హాజరైన పార్వతమ్మ విధులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరచి ఉండడం తో అనుమానం వచ్చి చూడగాదుండగులు చాకచక్యంగా తాళం తీసి బీరువాలోని ఆరు తులాల బంగారం,85వేల రూపాయల నగదు అపహరించుకుపోయినట్లు బాధితురాలు వెల్లడించారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వన్ టౌన్ సిఐ నాగభూషణరావు తెలిపారు. క్లూస్ టీం,డాగ్ స్క్వాడ్ వాళ్లను రప్పించి ప్రాథమిక ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

# ఫైల్ మిస్సయింది.. న్యాయం చేయండి

### మిస్ అయ్యిందా.. మిస్ యూజ్ చేశారా ?

**చింతలపాలెం, అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**
హుజూర్ నగర్ క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం బయటపడటంతో బాధితులు ఒక్కొక్కరుగా పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు. తాజాగా చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన గంజి హనుమంతరావు తన తల్లి గంజి శివమ్మకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ఫైలును మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆఫీసులోని కంప్యూటర్ ఆపరేటర్ వెంకట్‌కు ఇచ్చినట్టు తెలిపారు. తర్వాత ఆ ఫైల్ గురించి వివరాలు అడిగితే,



ఎన్నికల నియమావళి (ఎలక్షన్ కోడ్) అమల్లో ఉంది, కొన్ని రోజులు ఆగండి అని చెప్పారని చెప్పారు. కోడ్ ముగిసిన తర్వాత మళ్లీ కలిసినప్పుడు, ఫైల్ మిస్ అయిందని అంటూ తనను తప్పుదారి పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సిఎంఆర్ఎఫ్ ఫైల్ తో పాటు ఇంకా 300 పైగా సీఎంఆర్ఎఫ్ ఫైల్లు మాయమయ్యాయని, తమ ఫైల్ మిస్సవ్వడం వెనుక తాజాగా వెలుగులోకి వచ్చిన సీఎంఆర్ఎఫ్ కుంభకోణానికి సంబంధం ఉండొచ్చనే అనుమానం వ్యక్తం చేసిన ఆయన, ఈ విషయంపై పూర్తి విచారణ జరిపి తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అయితే నిజంగానే ఫైల్ మిస్సయిందా కావాలని మిస్ యూజ్ చేశారా అనేది పోలీసులు దర్యాప్తులో తేలనుంది.

# బీజేపీ పార్టీలో భారీ చేరుక

**మునుగోడు, అక్టోబర్, 07, (ప్రజా జ్యోతి)**
మునుగోడు మండల కేంద్రంలోని భారత జనతా పార్టీ మండల అధ్యక్షులు పెంబలజానయ్య ఆధ్వర్యంలో బీసం కృష్ణ యాదవ్ పార్టీలోకి చేరడం జరిగింది రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ , పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జరగబోయే స్థానిక ఎన్నికలలో గెలుపు మాదే అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి ,మాజీజిల్లా కార్యదర్శి బొడిగ అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి పుల్కరం



సైదులు ,జిల్లా నాయకులు గోలి లింగస్వామి,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య,మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్ ,పందుల యాదయ్య, మండల ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్, మండల కార్యవర్గ సభ్యులు జల్ల రవితేజ, మండల నాయకులు పెరుమాళ్ళ శ్రీరామ్, పులకరం బాలకృష్ణ జుట్టు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు డ్రగ్స్ నియంత్రణ పై కళాజాత

**భువనగిరి,అక్టోబర్ 7**
(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మరియు ఆదేశానుసారం, తెలంగాణ సాంస్కృతిక సారథికళాకారుల బృందం భువనగిరి బస్టాండ్ ఆవరణంలో డ్రగ్స్ మరియు, రోడ్డు భద్రత సైబర్ నేరాలపై తమ ఆట పాటల తో ప్రయాణి కులకు అవగాహనకల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి టౌన్ సిఐ,రమేష్ ఎస్సైనరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సిఐ రమేష్,మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడవద్దు అని, ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని, సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు.రాచకొండ రంగన్న,మా పల్లె శంకర్, మందుల కృష్ణ,ఎండి జహంగీర్ గొల్లపల్లి కిట్టు పాశం రాములు, బోనాల నరేందర్, తాటి పాముల శంకర్ మైసూర్ల సురేష్ గుండెల లింగసామి ఎర్రచరణ్ రాజ్,భూపతి సిద్ధులు యాట సంధ్య,సుడి లావణ్య,జగజ్ జ్యోతి, పాల్గొన్నారు.




# ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ను అమలు చేయాలి



**అక్టోబర్ 7 ప్రజా జ్యోతి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "నిరసన" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసనసభలో చట్టం చేసి, కొద్ది రోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు 42% తో జరుగనున్నాయని, బీసీలంతా అనుకుంటున్న సమయంలో, కొందరు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు.. బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకోవలనే, దురుద్దేశంతో హైకోర్టు కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడం, బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఆపివేయాలనుకునే ఆలోచనను వెంటనే మానుకోవాలని, రాష్ట్ర గవర్నర్ దగ్గర ఉన్న రిజర్వేషన్ సంతకం చేయాలని సంక్షేమ సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్ , ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు, వలిగొండ మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షులు డివన్ చారి, జిల్లా మనమయ సంఘం అధ్యక్షులు ఉపేంద్ర చారి, సత్యనారాయణ, రమేష్, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ చట్టాన్ని గవర్నర్ వెంటనే ఆమోదించాలి

**మునుగోడు, అక్టోబర్, 07,( ప్రజా జ్యోతి )**
మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర బిసి సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ నిరసన తెలపడం జరిగింది అనంతరం మాట్లాడుతూ ఖబర్దార్ మాధవరెడ్డి మా బీసీల పట్ల మీ కుట్ర ను మానుకోవాలని బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ అలాగే కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు కోర్టుకుపోయి రిజర్వేషన్ కోర్టుకు అడ్డుకునే ప్రయత్నాలు చేయడాన్ని తీవ్రంగా హైకోర్టులో సుప్రీంకోర్టులో న్యాయమైన బీసీ రిజర్వేషన్ వాటాన్ని అడ్డుకోవాలని రిజర్వేషన్ వ్యతిరేకులు రెడ్డి జాగృతి నాయకులు చూడడం చాలా



సిగ్గుమాలిన విషయం అని 60% ఉన్నటువంటి బీసీలు స్థానిక ఎన్నికలు సర్పంచులు ఎంపిటిసిలు కౌన్సిలర్ కావడం ఇష్టం లేక పిడికెడు శాతం ఉన్నటువంటి రెడ్డి సామాజిక వర్గాన్ని చెందినటువంటి మాధవరెడ్డి గోపాల్ రెడ్డి బీసీల నోటి ముద్దను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని అంతేకాకుండా అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ బిల్లును గవర్నర్ ఆమోదించకుండా అలాగే ఉండడం చాలా విడ్డూరం అని అన్నారు కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొండ వెంకన్న కొండా మల్లేష్ బక్క కృష్ణయ్య పంతంగి వెంకన్న తన్నీరు నందివర్ధన్ బైరవని భానుప్రసాద్ కొమురవెల్లి నాయి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ అందజేత



**నాంపల్లి,అక్టోబర్,07(ప్రజాజ్యోతి):**

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నాంపల్లి, పస్నూరు, ఆదర్శ పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల దామెరలలో ప్రస్తుతము 8వ తరగతి చదువుతున్న ప్రతిభగల విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ స్కీం ఎంపిక పరీక్షకు ఉపయోగపడే పోటీ పరీక్షల పుస్తకాలను సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో "యూత్ ఫర్ సేవ" స్వచ్ఛంద సంస్థ సహకారంతో సంస్థ నల్గొండ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ దేవులపల్లి నాగేంద్ర ద్వారా అందజేయడం జరిగింది. విద్యార్థులు మెటీరియల్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కసుబ మల్లికార్జున రావు, వివిధ పాఠశాలలప్రధానోపాధ్యాయులు యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ దేవులపల్లి నాగేంద్ర పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ మరియు దత్తతపై అవగాహన కార్యక్రమం



**మునగాల అక్టోబర్ 07(ప్రజా జ్యోతి):**

మునగాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలరక్ష భవన్ సిబ్బంది మీరా, శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరా మాట్లాడుతూ అక్రమ దత్తత కేసులు చాలా ఇబ్బందికర అంశమని, ఈ విషయంపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఇలాంటి అక్రమ దత్తత ఘటనల గురించి తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని,బాలల సంరక్షణ , పరిరక్షణ మరియు అక్రమ దత్తత విషయాలపై అందరూ దృష్టి సారించి పని చేయాలని ఆమె సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల వైద్యాధికారి , హెల్త్ సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్, క్షేత్రస్థాయి వైద్య శాఖ సిబ్బంది భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మ నక్షత్రం రోజున అన్న దానం,

నార్కట్ పల్లి, అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ): ప్రతి నిత్యం నిరుపేదలకు మరియు నిస్సహాయులకు, బాటసారులకు మన స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి 402 రోజున బ్రాహ్మణ వేల్మెల్ల వాస్తవ్యులు మరింగంటి లక్ష్మీనరసింహా చార్యులు - శ్రావణి కుమారుడు అదృత్ పుట్టిన నక్షత్ర సందర్భంగా 100మందికి అన్నదాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నర్సింహ్మా మాట్లాడుతూ..వేదల్లో, ఉపనిష్థోలో అయిన వర్ణించ్చేది ఒక్కటే అన్నిధానాల కన్నా ఆకలితో వున్నావారికి అన్నదానం చేయడం గొప్పది, అంతకి మించిన గొప్పపని ఈ సృష్టిలోనే లేదు అని తెలిపారు. ఈ అన్నదానం వల్ల తన కొడుకుకి అందరి ఆశిశులు పొందినందుకు ఆనందించారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే పార్టీలతో కలిసి పోటీ చేస్తాం

## సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**మునగాల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే పార్టీలతో కలిసి పనిచేస్తామని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు . మంగళవారం సిపిఐ (ఎం )మండల కమిటీ సమావేశం సిపిఐ ఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయితీగా పనిచేసే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపర్చి గెలిపించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సిపిఐఎం స్వాగతిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను బిజెపి హరిస్తోందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలో



బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు వీ వెంకన్న, డి స్టాలిన్ రెడ్డి, ఎస్ పిచ్చయ్య, బి ఉపేందర్, జె కొండారెడ్డి, డి జ్యోతి, వెంకట కోటమ్మ, బ్రహ్మం, ఎం గోపయ్య, ఎస్ నరసయ్య, మల్లారెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెచ్చిన వాడి కోసం...నచ్చిన చొక్కా చితిపై విసిరి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కన్నీటి నివాళి





**మిర్యాలగూడ, అక్టోబర్ 07,( ప్రజాజ్యోతి ):**

గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన తను మెచ్చిన అనుచరుడికి.. నచ్చిన రంగు చొక్కాను అతని చితిపై వేసి అంతటి విషాదంలోనూ అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గంధం రామకృష్ణ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన అంతిమయాత్రను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ అనుచరులలో ఒకరైన రామకృష్ణ కాంగ్రెస్ లో చేరకముందు టిడిపి కార్యకర్తగా ఉండేవారు. ఆయనకు పసుపు రంగు చొక్కా అంటే ఇష్టంగా ఉండేవాడు. ఈ విషయాన్ని అనేక పర్యాయాలుఎమ్మెల్యేకు తెలిపేవాడు. తుది సంస్కారం లో తన సహచరుడుకి ఇష్టమైన చొక్కా ధరించి పాడేమోసి,ఆడిపాడిన ఎమ్మెల్యే, తను ధరించిన పసుపు రంగు చొక్కాను విప్పి, రామకృష్ణ చితిలో వేసి కన్నీళ్లతో తుది వీడ్కోలు పలికారు. ఈ ఆకస్మిక సంఘటనతో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు సంభ్రమాశ్చర్యాలకు లోనై కన్నీటి పర్యంతమయ్యారు.

# స్వేరోస్ ఆధ్వర్యంలో సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ పై దాడికి నిరసన

**కోదాడ టౌన్, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**

సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి రిపై జరిగిన దాడికి నిరసనగా కోదాడలోని స్వేరోస్, ప్రజాస్వామ్యవాదులు ,అంబేద్కర్ వాదులు తీవ్ర నిరసన తెలియజేశారు. మంగళవారంస్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి దాడికి నిరసనగా నినాదాలు చేశారు..రాజ్యాంగ పరిరక్షణ కొరకు ఏర్పాటైన భారత అత్యున్నత న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్ పదవిలో ఉన్న గవాయి పై జరిగిన దాడి దేశ రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు..ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెరుకుపల్లి కిరణ్ మాట్లాడుతూ ఇది దేశంపై జరిగిన అతిపెద్ద దాడిగా చూడాలన్నారు..ఇలాంటి దాడులు చేసే వారు ఎవరైనా సహించేది లేదని స్పష్టం చేశారు..భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం అయితే తమ కార్యచరణ తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు..ఇప్పటికే సనాతన ధర్మం పేరుతో దళితులపై గిరిజనులపై ఆదివాసీలపై జరుగుతున్న దాడులు తీవ్రమైన చర్య అని




అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ స్టేట్ జాయింట్ సెక్రటరీ చెరుకుపల్లి కిరణ్, చింతాబాబు, నాగరాజు, కళ్యాణ్, ఏసుబాబు,శిల్పి సుధాకర్ చడపంగు నాగార్జున పాముల రాకేష్ ,ముజహార్,షేక్ రషీద్,చిన్న కోటయ్య,విజయరావు ఛ,నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా ఇంద్రకంటి లింగస్వామి

**నార్కట్ పల్లి, అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ):**



బహుజన సమాజ్ పార్టీ నార్కట్ పల్లి నూతన మండల అధ్యక్షునిగా ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఇంద్రకంటి లింగస్వామి నియమించబడినారు. నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గూని రాజు నియామక పత్రం అందజేయడం జరిగింది. ఇంద్రకంటి లింగస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుని బాధ్యత ఇచ్చినందుకు నియోజకవర్గ కమిటీకి , జిల్లా రాష్ట్ర కమిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ దేశంలో రాజ్యాంగమే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నటువంటి పార్టీ , బహుజన్ సమాజ్ పార్టీ అని, కేవలం బహుజన సమాజ్ పార్టీ ద్వారానే, దేశంలో పేదల బ్రతుకులు మారతాయని ఇంద్రకంటి లింగస్వామి తెలియజేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి నియోజకవర్గం అధ్యక్షులు గూని రాజుకి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేడి వాసుదేవ్ కి , ఎల్లారెడ్డిగూడెం బిఎస్పీ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఎస్పీ పార్టీ తన సత్తా చాటుతుందని తెలియజేశారు.

# నాగార్జునసాగర్ లో 3.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు



**నాగార్జునసాగర్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లో సోమవారం రాత్రి కురిసిన వర్షం 3.3 %ఎఎ% గా నమోదు అయినట్టుగా సిడబ్ల్యుసి సిబ్బంది తెలిపారు ఆదివారం నుండి రోజు సాయంత్రం పూట వర్షం పడుతుంది నాగార్జునసాగర్ లో మంగళవారం సాయంత్రం కూడా ఒక మోస్తారు వర్షం పడింది.

# బాలల చట్టాలపై అవగాహన

**పెన్ పహాడ్ మండలం అక్టోబర్ 7(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి డీసీపీ యూనిట్ అధికారి మీరా సాబ్ సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ మొబిలైజర్ వి సోమన్న బాలల చట్టాలపై అవగాహన కల్పించారు అనంతరం బాల్యవివాహాల నిరోధక చట్టం చట్టం2006, పోక్స్ యాక్ట్, మానవ అక్రమ రవాణా నిషేధం, పిల్లల దత్తతు వంటి అంశాలపై వాల్ పోస్టర్ను డాక్టర్ రాజేష్ ఆవిష్కరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలు చేయడం



నేరమని, బాలల చట్టాలపై మేము కూడా సమావేశాలలో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ మండల కమిటీ మొబిలైజర్ ఒగ్గు సోమన్న, హెచ్ఇఓ తాడూరి వెంకన్న, హెల్త్ సూపర్వైజర్స్ పూలమ్మ, వెంకన్న, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ పండుగగా కొమురం భీమ్ వర్ధంతి



**గుండాల అక్టోబర్7(ప్రజా జ్యోతి) :**

గుండాల మండల పరిషత్ కార్యాలయంలో దొడ్డి కొమురం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సూపరిండెంట్ మల్లయ్య పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మున్నావార్ మధు సోమన్న పల్లవి శ్రీకాంత్ యాదగిరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**

సంస్కృత భాషలో తొలి కావ్యమైన రామాయణాన్ని రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ మహర్షి వాల్మీకి దొంగ నుండి ఆదికవిగా మారి సమాజానికి ధర్మాన్ని చాటి చెప్పారన్నారు.శ్రీరాముని జీవిత చరిత్రను, ధర్మ మార్గాన్ని తన రామాయణం ద్వారా సమాజానికి తెలిపారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మహర్షి వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్గహిస్తున్నట్లు తెలిపారు.ఎలాంటి



చదువురాని వాల్మీకి తాను మహర్షిగా మారి రచించిన రామాయణంలోని భాష ఎంతో సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఆనాటి భాషా సామర్థ్యాలను ఇప్పటికీ మనం వాడుతున్నామన్నారు.ఏ భాష అయినా విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉపయోగించేలా మనం తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మహర్షి వాల్మీకిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ధర్మ మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా,మండల అధికారులు పాల్గొన్నారు.

# తక్షణమే కార్మిక సమస్యలను పరిష్కరించాలి. శీలం శీను

**మఠంపల్లి అక్టోబర్ 7(ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రంలో సిఐటి అనుబంధ సంఘం పూలకోట్ల మంగళవారం 2వ మహాసభ కో ల్లపూడి నాగరాజు అధ్యక్షతన జరిగినది.ఈ మహాసభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన కార్మికులకు హామీలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కోలపూడి నాగరాజు,ఉపాధ్యక్షులుగా ప్రవీణ్,కార్యదర్శిగా కందుకూరి వెంకటేశ్వర్లు,సహ కార్యదర్శిగా బి




రామకృష్ణ,కోశాధికారిగా కే.సామ్రాజ్యం కమిటీ సభ్యులు కే.నాగ,బి.మరియవ ఎన్నుకున్నారు.కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ సయ్యద్ రన్మియా,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అన్ని స్థానాల్లో పోటీ

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**పార్టీ నియోజకవర్గ స్థాయి సమీక్ష**

**బిజెపి రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి**

**చౌటుప్పల్, అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ):**

స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అందిస్థానాలలో పోటీ చేస్తున్న పార్టీ రాష్ట్ర నాయకులు, మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలం లో రిక్కల సతిరెడ్డి ఫంక్షన్ హాల్ లో మంగళవారం మునుగోడు నియోజకవర్గం స్థానిక సంస్థల సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు మండలం నుండి యాదవ కుల సంఘం అధ్యక్షుడు భీంస కృష్ణ కు మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం డాక్టర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఉన్న 7 జడ్పిటిసి, 7 ఎంపీపీ, 72 ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఇంటింటా ప్రచారం చేస్తూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలో ముందుండి ప్రతి ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీ నాయకులను గెలిపించుకునే దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, బచ్చనగోని దేవేందర్, దూడేల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, రమణగోని శంకర్, కైరంకొండ అశోక్, కడారి కల్పన, సుర్వీ రాజు గౌడ్, పందుల సత్యం, పెంబల జానయ్య, రావుల ఎల్లప్ప, రాజేందర్ నాయక్ ఆంజనేయులు పాలకూర్ల జంగయ్య, భవనం మధుసూదన్ రెడ్డి, ఉడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, చినుకని మల్లేష్, బాతరాజు సాయిలు, దుర్గ కృష్ణ, గాయత్రి రమేష్, సిల్వేర్ దుర్గయ్య, అశోక్, దిండు భాస్కర్, ఆల్మసిపేట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# భారీగా గంజాయి పట్టివేత

## 60 లక్షల విలువైన 1.20 క్వింటాళ్ల గంజాయిని సీజ్ చేసిన పోలీసులు

## ముగ్గురు అంతరాష్ట్ర నిందితుల అరెస్టు

## గంజాయి రవాణా,సరఫరా, అమ్మకం,వినియోగం నేరం

## ఎన్డీపీఎస్ చట్టాల ప్రకారం షాపుల కఠిన చర్యలు తప్పవు

## –సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**

గంజాయి రవాణా,సరఫరా, అమ్మకం, వినియోగం నేరమని,ఎన్డీపీఎస్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గంజాయి పట్టివేత కేసు వివరాలు, అరెస్ట్ వివరాలను



వెల్లడించారు.జిల్లాలో గంజాయి రవాణా, సరఫరా, వినియోగం,అమ్మకాలపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఉంచి, దీని నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో విస్తృతమైన పోలీసు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గత నెల 23న కోదాడ పట్టణ పరిధి జాతీయ రహదారి వెంబడి సుమారు 110 కేజీల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారని,దీనిని గుర్తించిన కోదాడ పట్టణ పోలీసులు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించడం కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలు, సీసీ పుటేజి, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం కోదాడ పట్టణ పోలీసులు పట్టణ పరిధి జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసును గమనించి అనుమానాస్పదంగా పారిపోతున్న కారును వెంబడించి పట్టుబడి చేసినట్లు చెప్పారు.ఇందులో ఏ1 కణం రమేష్ ఉండగా అతని వద్ద 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ2 నిందితులు చాపల అశోక్, ఏ3 చాపల ఎరకమ్మలను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేయగా గత నెలలో కోదాడ పట్టణ పరిధిలో 110కేజీల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు ఒప్పుకున్నారని, జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నందున దొరుకుతామనే భయంతో పారేసి పారిపోయినట్లు ఒప్పుకున్నట్లు చెప్పారు. రెండు కేసులలో కలిపి రూ.60 లక్షల విలువైన 120 కేజీల గంజాయి,కారు, 8 సెల్ ఫోన్ లను స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు.హైద్రాబాద్ కు చెందిన నేరస్తుడు ఏ1 కణం రమేష్ నిత్యాన్నదానములు కలిగిన ఆశ్రమాలకు బియ్యం సప్లై చేసుకుంటూ వ్యాపారం చేసేవాడని, సరైన ఆదాయం పొందలేక మిల్లర్లకు డబ్బు చెల్లించలేదని, వ్యాపారం బాగాలేదని,మానసిక ప్రశాంతత కొరకు కుటుంబం నుండి దూరంగా ఉండి ఆశ్రమంలో తిరుగుతుండగా తనకు ఆంద్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన ఏ3 ఎరకమ్మ పరిచయమైనట్లు తెలిపారు.ఇద్దరు కలిసి గత రెండేళ్ల నుండి కలిసి విజయవాడలో ఉంటూ మరలా బియ్యం వ్యాపారం చేయగా వ్యాపారంలో మళ్ళీ నష్టం వచ్చిందన్నారు.ఎలాగైనా అధిక డబ్బులు సంపాదించాలంటే గంజాయి వ్యాపారం చేస్తే తన అప్పులు తీరుతాయని ఏ3




ఎరకమ్మతో కలిసి అధిక డబ్బులు సంపాదించవచ్చని పథకం వేశారన్నారు.ఏ 2 అశోక్ ను విజయవాడ కు పిలిపించి గంజాయిని ఒడిశా నుండి విజయవాడకు తెప్పించి హైదరాబాద్ లో కావాల్సిన వారికి అమ్మాలనే ఉద్దేశ్యంతో అశోక్ కి డబ్బులు ఇవ్వగా ఒడిశాకు వెళ్ళి కేజీ 5 వేల చొప్పున 110 %ఖ+% ల గంజాయిని కొనుగోలు చేసి బస్తాలలో ప్యాక్ చేసుకొని సెప్టెంబర్ 22 రాత్రి విజయవాడలోని ఎరకమ్మ రూముకు తీసుకొని రాగా రమేష్ అట్టి గంజాయిని విజయవాడలో తన యొక్క కారులో లోడ్ చేసుకొని సెప్టెంబర్ 23 తెల్లవారుజామున విజయవాడ నుండి హైదారాబాద్ కు వెళుతుండగా మార్గమధ్యలో కోదాడ పట్టణ శివారులో రోడ్డుపై పోలీస్ వారు వాహనాలు తనిఖీలు చేస్తుండగా మరలా విజయవాడ వైపుకు కొద్ది దూరం వచ్చి అక్కడ ఒక స్థలం చూసుకొని హైదరాబాద్ వైపు కు సర్విస్ రోడ్ ప్రక్కనే భారత్ పెట్రోల్ బంక్ ప్రక్కనే ఉన్న ఒక షెడ్ లోపలికి వెళ్ళి వారి వద్ద ఉన్న 110 కేజీల గంజాయిని పడవేసి ఎరకమ్మకు ఫోన్ ద్వారా చెప్పగా అక్కడ నుండి పారిపోయి రమ్మనగా విజయవాడకు వచ్చాడన్నారు.వారి పథకం విఫలం కావటంతో కొన్ని రోజులు వేచి చూసి ఈనెల 5న రాత్రి అశోక్ మరలా 10కేజీల గంజాయి ఒడిశా నుండి తీసుకురాగా రమేష్ ఈనెల 6న ఉదయం 10 గంటలకు అట్టి గంజాయిని తన కారులో వేసుకొని అమ్ముటకు విజయవాడ నుండి హైదరాబాద్ కు వెళుతుండగా మార్గ మధ్యలో కోదాడ పట్టణ శివారులోని కట్టకొమ్ముగూడెం క్రాస్ రోడ్ దగ్గర పోలీస్ వారు వాహనాలు తనిఖీలు చేస్తుండగా, పోలీసు వారిని చూసి కారును వేగంగా నడపగా పోలీసు వారు వెంబడించి పట్టుబడి చేసినట్లు తెలిపారు.అతని వద్ద ఉన్న 10 కేజీలు గంజాయిని, 6 సెల్ ఫోన్లు, ఒక కారు,స్వాదీనపరుచుకొని, ఒప్పుకోలు తర్వాత విజయవాడలో మిగిలిన ఇద్దరిని పట్టుబడి చేసి వారి వద్ద రెండు ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ కేసును త్వరితగతంగా ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన కోదాడ టౌన్ సీఐ శివ శంకర్, సీసీఎస్ ఎస్ఐ హరికృష్ణ, కోదాడ పట్టణ ఎస్ఐ హనుమనాయక్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ యల్లారెడ్డి, జి.సతీష్, ఎం.వెంకటేశ్వరులు, కె.రాంబాబు, ఎస్కే.ఫరీద్ సిబ్బంది, ఐటీ కోర్ స్టాఫ్ ను రివార్డ్ తో అభినందించారు.



# కోర్టు ముందు న్యాయవాదులు ధర్నా




**చౌటుప్పల్, అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి ) :**

చీఫ్ జస్టిస్ అఫ్ ఇండియా (సీజేఐ) గవాయ్ పైన జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిస్కరించి కోర్ట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకటాచలం మాట్లాడుతూ న్యాయవ్యవస్థ పై దాడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రట్రీ మహిపాల్ రెడ్డి, రాపోలు వేణు మాజీ ప్రెసిడెంట్ ఉడుగు శ్రీనివాస్, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, బిక్షమయ్, అల్లి స్వాతి, జ్యోతి, శ్రీకాంత్, రాఘవేంద్ర, జంగయ్య, శ్రీశైలం, జక్కర్తి శేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అసలు ఈ దుకాణదారుల వెనుక కాపు కాస్తుంది ఎవరు...?

**చండూరు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)**

చండూరు పట్టణంలోని ప్రధాన రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతూ ఉన్నాయి. ఇప్పటికే చౌరస్తాలో ఒక లైను దాదాపుగా పూర్తి కావచ్చింది. మరో లైను దాదాపుగా దుకాణదారులు తమ కట్టడాలని కూల్చివేసుకొని అందరు కూడా సెట్ బ్యాక్ అయ్యారు. కానీ చౌరస్తాలో కొందరు, మునుగోడు బైపాస్ కి ఆపోజిట్ లో మరికొందరు తమ కట్టడాలను కూల్చివేసుకోకుండా చోద్యం చూస్తున్నారు. దీంతో రోడ్డు విస్తరణ పనులు ఆలస్యం అవుతున్నాయి. మామూలుగా రోడ్ల పైన ఉండే డబ్బా కొట్టు దారులను లేదా మధ్య తరగతి వారి కుటుంబాలకు చెందిన కట్టడాలను తొలగించగలుగుతున్న అధికారులు వీరి తెరువు పోవడం లేదని ఆరోపణలు మాత్రం గట్టిగా వినిపిస్తున్నాయి. అసలు ఈ దుకాణదారుల వెనుక కాపు కాస్తుంది ఎవరు అనేది స్థానికంగా సర్వాత్ర చర్చ నడుస్తుంది.ఇప్పటికే రోడ్డు విస్తరణకు సంబంధించి వసూళ్ల





పర్వం జరిగిందనే పలు రూమర్లున్నాయి. కొన్ని కట్టడాలకు అయితే ఓ వర్గం నాయకులు మూకుమ్మడిగా వెళ్లి గట్టిగా కట్టడాలు తొలగించే వరకు పనిచేశారు. కానీ ఈ రెండు చోట్ల మాత్రం ఎవరు నోరు మెదపడం లేదని దీని వెనక ఏ కథ నడుస్తుంది అని అందరూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మల్లేశాన్ని వివరణ కోరగా. ఈ రెండు చోట్ల ఉన్న కట్టడాలను క్లియర్ చేయడం విషయమై ఇప్పటి వరకు పబ్లిక్ హెల్త్ వారు గానీ సదరు గుత్తేదారుడు గాని నాకు సమాచారం ఇవ్వలేదని. ఈరోజే సమాచారం వచ్చిందని చౌరస్తాలోని కట్టడాలకు సంబంధించిన యజమానులకు ఇప్పటికే సమాచారం పంపామని ఒక రోజులో కూల గొట్టుకోకపోతే తామే కూల గొట్టుతామని తెలిపామన్నారు. ఇక మునుగోడు బైపాస్ కు ఎదురుగా ఉన్న దుకాణాల విషయం కూడా వెంటనే పరిశీలిస్తామన్నారు.

# ఎన్నికల విధుల్లో ఎటువంటి పొరపాట్లకు తావివ్వొద్దు

## జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ,జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్ లో








నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నామినేషన్లు మొదలుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ముఖ్యంగా నామినేషన్ల సందర్భంగా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి రాజ్యాంగపరమైన అంశాల పట్ల పొరపాట్లకు తావివ్వద్దన్నారు.ఎన్నికలకు సంబంధించి అన్ని అంశాల పట్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.సూర్యాపేట జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికలు జరగనుండగా, మొదటి విడతలో సూర్యాపేట డివిజన్ ,అనంతరం హుజూర్ నగర్, కోదాడ డివిజన్లలో ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు.మొదటి విడతన సూర్యాపేట డివిజన్ లోని 11 మండలాలలో 112 ఎంపీటీసీ స్థానాలు, తదుపరి విడతన కోదాడ, హుజూర్ నగర్ లోని 12 మండలాలలో 123 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మొదటి విడతన అక్టోబర్ 9న, రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారులకు, పిఓ లకు, నోడల్ అధికారులకు ఎన్నికల సంఘం ద్వారా హ్యాండ్ బుక్స్ ఇవ్వడం జరిగిందని ,అంతేకాక ఎప్పటికప్పుడు సర్క్యులర్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. వీటన్నిటిని ప్రతి ఒక్కరు చదవాలని కోరారు.మాస్టర్ ట్రైనర్ రమేష్ జడ్పిటిసి ,ఎంపిటిసి నామినేషన్ల ప్రక్రియపై పూర్తిస్థాయిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.నోటీసు జారీ చేయటం మొదలుకొని నామినేషన్ల స్వీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, బరిలో ఉన్న అభ్యర్థుల ప్రకటన తదితర అన్ని అంశాలను వివరించారు.నామినేషన్ల స్వీకరణ సందర్భంగా, నోటిఫికేషన్ జారీలో ఎలాంటి తప్పులు ఎలాంటి కొట్టివేతలు, దిద్దివేతలు ఉండరాదని తెలిపారు.ప్రస్తుతం ఉన్న ఆదేశాల ప్రకారం 9వ తేదీ ఎంపిటిసి, జడ్పిటిసి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ జారీతో పాటు, ఓటరు జాబితాను సైతం ప్రచురించాల్సి ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఆర్వోలు,సహాయ రిటర్నింగ్ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ,ఉపసంహరణ, స్వీకరించాల్సిన ధృవపత్రాలు ఇతర అన్ని అంశాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు , జడ్పి సీఈఓ, ఇన్చార్జి డిఆర్డిఓ పిడి అప్పారావు, డిపిఓ యాదగిరి, డిఎఫ్ఓ సతీష్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన ధోనిపాముల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు

**చండూరు అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):**



మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం ధోనిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మండల లింగస్వామి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్



మండల నాయకులు మహమ్మద్ మహిమూద్, కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు పర్సనబోయిన సైదులు, పులకరం లింగస్వామి తదితరులు మంగళవారం మునుగోడు బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో తిరిగి మళ్ళీ సొంత గూటికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలువేరు నరేష్, నాగార్జున, రామాచారి, పుల్కారం సీత్తయ్య, గజనబోయిన జగన్, నాగార్జున, కోటాచారి, పరసనబోయిన మహేష్, నిలకంఠం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టానం ఆదేశిస్తే బి ఆర్ఎస్ జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలో ఉంటామని తెలంగాణ ఉద్యమకారుడు గద్దపాటి సైదులు

**నార్కట్ పల్లి, అక్టోబర్ 7( ప్రజా జ్యోతి ):**

నార్కట్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధమని గద్దపాటి సైదులు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత బండ నరేందర్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాలని టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా, రెండుసార్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా, గుట్ట డైరెక్టర్ గా ఒకసారి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి గారి శిష్యునిగా బి ఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీకి విధేయుడు ఉన్నాను కావున నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ బండ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్ట మల్లికార్జునైడ్డి, నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి సహకారంతో పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తే జడ్పిటిసిగా భార్యను బరిలో దించుతానని నార్కట్ పల్లి లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన తెలిపారు.



# నల్లగొండజిల్లా కేంద్రంలో దారుణం ... ఇంటర్ విద్యార్థిని హత్య..!

**నల్లగొండ అక్టోబర్ 7 (ప్రజ జ్యోతి)**

నల్లగొండ జి ల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్ కార్యా లయానికి దగ్గరలో దారుణమైన దుర్ఘటన చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల సమీపంలో ఇంటర్ విద్యార్థిని దారుణ హత్యకు గురైన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారెడ్డిగూడెం గ్రామాని కి చెందిన విద్యార్థిని (17) జిల్లా కేంద్రంలోని ఓ కాలేజీ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. నల్లగొండ మండలం గుట్టకింది అన్నారం గ్రామానికి చెందిన గడ్డం కృష్ణ అనే యువకుడితో కొంతకాలంగా ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మంగళవారం డైట్ కళాశాల సమీపంలోని ప్రియుడి మిత్రుడు ఆటోడ్రైవర్ గదిలోకి ఇద్దరు వెళ్లారని, అనంతరం ఇరువురి మధ్య గొడవ జరగడంతో అమ్మాయిని కృష్ణ చంపేశాడని స్థానికులు పేర్కొంటున్నారు. ఆమెపై లైంగిక దాడి జరిగిందని, అనంతరం హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూటౌన్ ఎస్సై సైదులు, పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడు గడ్డం కృష్ణను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నిందితుడు గడ్డం కృష్ణ పై రేప్, పోక్సో కేసు

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి)

నల్లగొండ టూటౌన్ పరిధిలోని డైట్ స్కూల్ సమీపంలో మైనర్ బాలికపై అత్యాచారం,హత్య ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. అంతకుముందు ఎస్పీ టూటౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించి హత్య సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు గడ్డం కృష్ణ పై రేప్, పోక్సో కేసు నమోదు చేసి ఇంకా ఎవరెవరున్నారా? అనే కోణంలో టూటౌన్ పోలీసులు విచారిస్తున్నారు. పూర్తి ఆధారాలు సాక్ష్యాలు సేకరించి నిందితులకు త్వరగా సరైన శిక్ష పడే విధంగా కృషి చేస్తామన్న జిల్లా ఎస్పీ తెలిపారు. ఆడపిల్లల పై అఘాయిత్యాలు, హత్యాచారాలు,హత్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదు అని జిల్లా ఎస్పి అన్నారు.



# 9న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్

హైదరాబాద్,

ఆర్టీసీ చార్జీల పెంపునకు నిరసనగా ఈ నెల 9వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఛలో బస్ భవన్‌కి పిలుపునిచ్చినట్లు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఛలో బస్ భవన్ ధర్నాలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో సహా.. బీఆర్ఎస్ నేతలు పాల్గొంటారని తెలిపారు. ఇవాళ(మంగళవారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. నందినగర్ నుంచి కేటీఆర్.. మెహిదీపట్నం నుంచి హరీశ్‌రావు బస్సులో ప్రయాణం చేసి బస్ భవన్‌కి చేరుకుంటారని చెప్పుకొచ్చారు తలసాని శ్రీనివాస్ యాదవ్. పెంచిన బస్సు చార్జీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం అంటూనే.. వాళ్ల కుటుంబ సభ్యులపై భారం వేయడం అన్యాయమని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి కోల్పోయిన వారి సంఖ్యనే ఎక్కువని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చెప్పిందని గుర్తుచేశారు తలసాని శ్రీనివాస్ యాదవ్.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ ఊహించని ట్విస్ట్...

రేసులో లేనన్న బొంతు రామ్మోహన్!

నవంబరు 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

అధిష్ఠానం పరిశీలనలో బొంతు రామ్మోహన్ పేరు!

అయితే, తాను టికెట్ కోసం ఎవరినీ అడగలేదన్న బొంతు

ఎవరిని బరిలో దింపినా సపోర్ట్ చేస్తానని వెల్లడి

హైదరాబాద్,

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగానే, టికెట్ ఆశిస్తున్న ఇద్దరు కీలక నేతలకు సంబంధించిన వార్తలు పార్టీలో కలకలం రేపుతున్నాయి. బరిలో ఉంటారని భావించిన ముఖ్య నేతల్లో ఒకరు పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించగా, మరొకరు క్రిమినల్ కేసులో చిక్కుకున్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్. అయితే, తాను అభ్యర్థిత్వ రేసులో లేనని ఆయన స్పష్టం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను టికెట్ కోసం ఎవరినీ అడగలేదని, పార్టీ అధిష్టానం ఎవరిని బరిలోకి దింపినా వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తానని ఆయన తెలిపారు. పార్టీ సిఫారసు చేసిన జాబితాలో ఆయన పేరు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒకవైపు బొంతు రామ్మో హన్ ఇలా ప్రకటించగా, మరోవైపు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. ఈ నెల 4న యూసుఫ్‌గూడలో ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటరు కార్డులను పంపిణీ చేశారన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. జూబ్లీహిల్స్ ఎన్నికల అధికారి రజినీకాంత్ రెడ్డి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు సోమవారం నవీన్ యాదవ్‌పై బీఎన్ఎస్ సెక్షన్లు 170, 171, 174తో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు చేశారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి సునీతను ఇప్పటికే ప్రకటించింది. కాం గ్రెస్ నుంచి బొంతు రామ్మోహన్, నవీన్ యాదవ్‌లతో పాటు సీఎన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, కాంగ్రెస్ అధిష్టానం జూబ్లీహిల్స్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనున్న ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది.

# మీనాక్షి నటరాజన్‌తో సమావేశం ఉండటం వల్లే మధ్యలో వెళ్లిపోయా

హైదరాబాద్‌కు వచ్చాక అన్ని విషయాలు మాట్లాడతానన్న వివేక్

తాను వచ్చి కూర్చుంటే వివేక్ వెళ్లిపోయారని అడ్లూరి లక్ష్మణ్ ఆరోపణ

హైదరాబాద్,

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తన పక్క సీటులో కూర్చున్న సమయంలో తాను ఎందుకు అక్కడి నుంచి వెళ్లిపోవలసి వచ్చిందో మంత్రి వివేక్ వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశం ఉండటం వల్ల తాను మధ్యలో వెళ్లిపోవలసి వచ్చిందని వివేక్ తెలిపారు. ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో లేనని, తిరిగి వచ్చిన తర్వాత అన్ని విషయాలు మాట్లాడతానని ఆయన అన్నారు. ఇటీవల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఒక కార్యక్రమంలో తాను వచ్చి కుర్చీలో కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోయారని, తాను పక్కన కూర్చుంటే ఆయన ఓర్చుకోలేకపోతు న్నారని విమర్శించారు. మంత్రి వివేక్‌లా తన వద్ద డబ్బులు లేవని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కూడా ఆయన విమర్శ లు చేశారు. ఈ వ్యాఖ్యలపై వివేక్ స్పందిస్తూ, మీనాక్షి నటరాజన్‌తో సమావేశం ఉండటం వల్లే తాను అక్కడి నుంచి లేచి వచ్చానని, ఈ విషయాన్ని పక్కన ఉన్న మంత్రులకు కూడా తెలియజేశానని అన్నారు. ఎవర్నీ విమర్శించాలనే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. మంత్రి లక్ష్మణ్ తనపై ఎందుకు విమర్శలు చేశారో అర్థం కావడం లేదని అన్నారు. ఆయన మీద తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని తెలిపారు.

## ఏం జరిగింది?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఇన్‌ఛార్జ్ మంత్రులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి లక్ష్మణ్ సమయానికి రాలేకపోయారు. దీంతో పొన్నం ప్రభాకర్, వివేక్ చెవిలో అడ్లూరి లక్ష్మణ్ గురించి గుసగుసలాడినట్లుగా వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. అయితే ఆ తర్వాత పొన్నం ప్రభాకర్ దీనిని ఖండించారు. ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్ వచ్చి కూర్చున్న సమయంలో వివేక్ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇది వివాదానికి దారితీసింది.

